# ఓటు అనే ఆయుధంతో.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**అత్యధిక జనాభా కలిగిన బీసీలకు కాంగ్రెస్, బీజేపీలు ప్రాధాన్యత ఇవ్వడంలేదు**

**బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలి**

**బీసీ బిడ్డ 'కాసాని' గెలుపుతోనే అది సాధ్యమంటున్న బీసీ సంఘాలు**



బీసీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీల్లో విభేదాలు సృష్టించేందుకు కొందరు కుయుక్తులు పన్నుతున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు బీఆర్‌ఎస్ పార్టీ తప్ప ఇతర పార్టీలేవీ ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీసీ నేతలు వాపోతున్నారు. స్వలాభాపేక్ష కోసమే తప్ప బీసీ కులాల సమస్యల పరిష్కారానికి ఏ రాజకీయ నేత కూడా చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభలో బీసీలకు బీఆర్‌ఎస్ పార్టీ మంచి అవకాశం కల్పించిందని చెబుతున్నారు. బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలని, బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతోనే అది సాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. మన ఓట్లను మనమే వేసుకుందామన్న నినాదాన్ని బలంగా తీసుకెళ్లాలని, సభలు, సమావేశాలతో బీసీలను చైతన్యవంతులను చేద్దామని నేతలు పిలుపునిస్తున్నారు. - రంగారెడ్డి, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ)

### బీసీల సత్తా చాటుదాం



96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటుదాం. అన్ని రాజకీయ పార్టీల నేతలు బీసీ సామాజిక వర్గానికి చెందిన మంచి వ్యక్తిని గెలిపించుకునేందుకు రాజకీయాలు పక్కన పెట్టాలి. మన ఓట్లు మనమే వేసుకుందాం.

*– రమేశ్, తాండూరు*

### బీసీ ముద్దు బిడ్డ జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం



బీఆర్‌ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుంది. పార్టీలకు అతీతంగా బీసీలమంతా ఒక్కటైతే బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేసిన జ్ఞానేశ్వర్‌ను బీసీలంతా ఆశీర్వదించాలి. బీసీలు సంపూర్ణ మద్దతు ఇస్తే పార్లమెంట్‌లో విజయం ఖాయం.

*– ఎర్రం వసంత, మున్సిపల్ కౌన్సిలర్, తాండూరు*

### ఓటు బ్యాంకుగా చూసే నాయకులకు బుద్ధి చెప్పాలి



కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. బీఆర్‌ఎస్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి కాసానిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో బీసీల ప్రాధాన్యత రాజకీయాల్లో మరింత పెరుగుతుంది. అన్ని పార్టీలు బీసీలకు సీట్లు ఇచ్చేందుకు ముందుకొస్తాయి. కాసాని గెలుపుతో బీసీల్లో చైతన్యం వస్తుంది.

*– మల్లేశం, రామయ్యగూడ, వికారాబాద్*

### బీసీలు రాణించేందుకు ఇది మంచి అవకాశం



ఓటు మన చేతిలో ఉన్నది. ఇంతకన్నా ఏం కావాలి. కాంగ్రెస్ నాయకుల మాటలు బీసీలను అవమానపరుస్తూ.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. వెనుకబడిన బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన నాయకున్ని పార్లమెంట్‌కు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

*– లక్ష్మయ్య, మాజీ సర్పంచ్, గుడుపల్లి, వికారాబాద్*

### కలిసికట్టుగా గెలిపించుకుందాం



బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. అనుభవం కలిగిన నేత కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు ఐక్యతను చాటి విమర్శలకు బుద్ధి చెప్పాలి.

*– సాయినాథ్ కుమార్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, చేవెళ్ల*

### రంజిత్‌రెడ్డి ఓడిపోవడం ఖాయం



చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను ఏకం చేసేందుకు ఎన్నో పోరాటాలు చేసిన నాయకుడు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా అనుభవం గలిగిన కాసాని జ్ఞానేశ్వర్ 100కు 100 శాతం గెలుపొందడం ఖాయం. రూ.500 కోట్లకు చేవెళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి టికెట్ కొనుగోలు చేసినా ఓడిపోవడం ఖాయం.

*– తోట చంద్రశేఖర్, చేవెళ్ల మండల యువజన సంఘం అధ్యక్షుడు, చేవెళ్ల*

### బీసీ ఉద్యమ నేతను గెలిపించుకుందాం



ఎలాంటి స్వార్థం లేకుండా సంవత్సరాల తరబడి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. బీసీలు రాజ్యాధికారం వైపు రావాలని ఎన్నో ఉద్యమాలు చేశారు. ప్రతి ఒక్కరికి చేదోడువాదోడుగా ఉన్నారు. 93 బీసీల కులాలను ఏకం చేసిన బీసీ ఉద్యమనేత కాసాని. అలాంటి మంచి వ్యక్తిని పార్లమెంటుకు పంపిద్దాం.

*– అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు*

### కాసాని గెలుపునకు కృషి చేద్దాం



చేవెళ్ల పార్లమెంటు నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం కృషి చేద్దాం. ప్రతి బీసీ ఓటర్‌ను తట్టి లేపుదాం. ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు. బీసీలను గుర్తించి అన్ని రంగాల్లో బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చింది కేసీఆర్. కుల వృత్తులకు జీవం పోశారు.

*– పవన్ యాదవ్, యాదవ సంఘం నాయకుడు*

### బీసీ నాయకుడు గెలుపే లక్ష్యంగా పని చేస్తాం



చేవెళ్ల పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీలపై అనుచిత వాఖ్యలు చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి బీసీ ఓటర్‌పై ఉన్నది. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి కేసీఆర్ బీసీలకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నారు. అభ్యర్థి కాసానికి రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్నది.

*– ప్రవీణ్‌గౌడ్, కిస్మత్‌పూర్*

### సమయం ఆసన్నమైంది



బీసీలందరూ ఏకమై ఈ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. చేవెళ్ల నుంచి మొదటిసారిగా బీసీకి టికెట్ దక్కడం అభినందనీయం. వివిధ పార్టీలకు అతీతంగా కాసానిని గెలిపించుకుందాం. అన్ని కులాల వారు కలిసి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహిస్తాం. రాష్ట్రంలో 70 శాతం ఉన్న బీసీలు సత్తా చాటాల్సిన సమయం వచ్చింది.

*– గణేశ్‌యాదవ్, బండ్లగూడ*

### బీసీల కోసం పోరాడుతున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి



చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించి మన బీసీల సత్తా ఏంటో చూపాలి. కొన్నేండ్ల తరబడి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాసానిని గెలిపించాలి. మన జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ నాయకులు మనకు అవకాశాలు తక్కువగానే ఇస్తున్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం.

*– వెంకటయ్య, బీసీ రైతు, అయినాపూర్, దోమ మండలం*

### గౌరవం నిలువాలంటే గెలిపించి తీరాలి



చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం బీసీలంతా ఐక్యంగా నిలువాలి. బీసీల ఐక్యతను చాటి మన గౌరవం నిలువాలంటే తప్పకుండా కాసానిని గెలిపించి తీరాలి. అగ్రకులాల నాయకులు మన బీసీలను హేళన చేసి మాట్లాడుతున్న ఈ తరుణంలో వారికి మన ఓటుతోనే సరైన బుద్ధి చెప్పాలి.

*– నర్సింహులు, బీసీ సెల్ దోమ మండల అధ్యక్షుడు, రాకొండ*

### బీసీల గళం వినిపించాలంటే బీఆర్‌ఎస్ రావాలి



పార్లమెంట్‌లో బీసీల గళం వినిపించాలంటే అది కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలి. పదవులు, వ్యాపారాల కోసం పార్టీలు మారే మోసగాళ్లకు తగిన గుణపాఠం చెబుదాం. జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపి, బీసీల గళం వినిపిద్దాం.

*– మహేందర్ ముదిరాజ్, మియాపూర్*

### చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



బడుగు, బలహీన వర్గాల పక్షాన నిరంతరాయంగా కొట్లాడుతున్న బీసీ నేత, బీఆర్‌ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి, గులాబీ జెండాను ఎగరేద్దాం. బీఆర్‌ఎస్ అడ్డాగా ఉన్న చేవెళ్లలో ముచ్చటగా మూడోసారి గెలిపించి, అధినేత కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం. అమలుకు సాధ్యంకాని హామీలను నమ్మి మరోసారి మోసపోయేందుకు బీసీ, మైనార్టీలు సిద్ధంగా లేరని చాటిచెబుదాం.

*– మహమ్మద్ ఖాసీం, కొండాపూర్*

## కాసాని జ్ఞానేశ్వర్‌ను ఆశీర్వదించండి

- **వాకర్స్‌ను ఓటు అభ్యర్థించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**



చందన చెరువు కట్టపై మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట,ఏప్రిల్28: కేసీఆర్‌ను గుర్తుపెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వాకర్స్‌కు విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజక వర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చందన చెరువు కట్టపై ఆదివారం మార్నింగ్ వాకర్స్‌ను కలిశారు. వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ అందరిని ఆప్యాయంగా పలకరించారు. వాకింగ్ చేస్తున్న చిన్న పిల్లలను పలకరించారు. 18రోజుల పాపతో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కూర్చున ఓ మహిళలను పలకరించారు. వాకర్స్‌తో కలిసి అంబలి తాగారు. చెరువులను మరింత అభివృద్ధి చేయాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని కాసాని జ్ఞానేశ్వర్‌ను ఆశీర్వదించాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని ఆమె తెలిపారు.

**కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి..**

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కరెంటు కష్టాలు వచ్చాయన్నారు. నీటి సమస్య ఉత్పన్నం అయిందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో రెప్పపాటు కూడా కరెంటు పోలేదన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పదవులు అనుభవించి పార్టీ మారిన వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేయాలన్నారు. మంచి పనులు చేసిన వారిని ఆశీర్వదించాలన్నారు.



ప్రచారంలో భాగంగా అంబలి కేంద్రం వద్ద ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి...!**

పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మతం, కులం పేరుతో ప్రజలను మోసం చేయడం తప్ప చేసింది శూన్యం అన్నారు. దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారన్నారు.సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్ని ఇచ్చారో ప్రజలు నిలదీయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, మీర్‌పేట బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్, కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, మాధవి, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మహేశ్వరం అధ్యక్షురాలు విజయలక్ష్మి, మీర్‌పేట అధ్యక్షురాలు సునీత బాల్‌రాజ్, జోజీ, రమేశ్, అంజయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, ఏప్రిల్ 28 : చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం అనుమగల్ హయత్‌నగర్, ఓల్డ్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన వెంట నాయకులు బండారి భాస్కర్, గంగని శ్రీను, ఎర్రవెల్లి సత్యనారాయణ, మెగావత్ గోవర్ధన్, జెనిగె విష్ణు ఉన్నారు.

## నూతన కార్యవర్గం

ఎల్బీనగర్ , ఏప్రిల్ 28: చైతన్యపురి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మల్లె కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా రాజేంద్ర ప్రసాద్, రఘునాథ రెడ్డి, కార్యదర్శిగా జవ్వాది రామారావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పద్మనాభశాస్త్రి, కోశాధికారిగా ఎ.వి. చెన్నయ్య, సహా కోశాధికారిగా పవన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రామారావు తెలిపారు.

## సెంట్రల్ కాలనీ కమిటీ ఎన్నిక

వనస్థలిపురం, ఏప్రిల్ 28 : హస్తినాపురం సెంట్రల్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా భూపాల్ రెడ్డి, సూరిబాబు, లింగయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా నాగయ్యగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామకృష్ణ, కోషాధికారిగా నరేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. కా ర్యవర్గ సభ్యులుగా రామకృష్ణారె డ్డి, సత్యమూర్తి, సునీల్ రాజు, అంజిరెడ్డి, అశోక్, సమీఉల్లా, చం ద్రారెడ్డి, శ్రీనివాస్ గుప్త ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

కందుకూరు, ఏప్రిల్ 28 : కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలువురు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ అనంతరం ఆయన నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కన్వీనరు ఎల్మటి దేవేందర్‌లతో కలిసి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో ఆంజనేయులు, రవీందర్. యాదగిరి, శ్రీశైలం, నరేందర్, భిక్షపతి. జగన్నాథం ఉన్నారు.

## రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించండి



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

చంపాపేట, ఏప్రిల్28 :మల్కాజిగిరి ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. శనివారం రాత్రి చంపాపేట డివిజన్ పరిధిలోని మానసగార్డెన్ నుంచి కటికోనికుంట బస్తీ, హరిజన బస్తీ, నేతాజీనగర్, రెడ్డి బస్తీ, కుమ్మరిబస్తీ, మాంకాళమ్మతోట, బస్తీల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయా బస్తీల, కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో ఏ విధంగానైతే గెలిపించి అసెంబ్లీకి పంపారో, అదేవింధంగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి పార్లమెంటుకు పంపి తమ సమస్యలపై కేంద్రంలో తన గళం వినిపించేందుకు సహకరించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియన్ నేతలు, ఉద్యమకారులు, పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

**హయత్‌నగర్ డివిజన్‌లో..**

హయత్‌నగర్, ఏప్రిల్ 28 : బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని హయత్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగౌని అంజలిగౌడ్ కోరారు. ఆదివారం హయత్‌నగర్ డివిజన్‌లోని భూలక్ష్మీనగర్, హుడాసాయినగర్ కాలనీల్లో అంజలిగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్

## పాతబస్తీ రూపురేఖలు మార్చేస్తా



పాత మలక్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంఐఎం పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ


మలక్‌పేట, ఏప్రిల్ 28: మరోసారి అవకాశం కల్పిస్తే పాతబస్తీ రూపురేఖలు మార్చివేస్తానని ఎంఐఎం పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పాత మలక్‌పేట డివిజన్‌లోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపను తట్టిన ఆయన గాలిపటం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్తీ అభివృద్ధి కేవలం ఎంఐఎం పార్టీతోనే సాధ్యమన్నారు. గడిచిన ఇరవై ఏళ్లుగా తనను ఆదరించి గెలిపిస్తున్న ఓటర్లకు తాను జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఎంపీగా తాను కేంద్రం నుంచి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, పదవి ఉన్నా, లేకున్నా జీవితాంతం ప్రజాసేవలోనే కొనసాగుతానని ఆయన తెలిపారు. అభివృద్ధి చేసే పార్టీని ఆదరించాలని, అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ ఎంఐఎం అని ఆయన అన్నారు. ఆదరించి గెలిపిస్తే మలక్‌పేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో హైదరాబాద్ నగర ప్రజల గొంతుకను వినిపిస్తున్నానని, ప్రజా సంక్షేమమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, పాత మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యంగిరా ఆలయంలో పూజలు



ఆర్కేపురం, ఏప్రిల్ 28 : ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారిని ప్రముఖ చలనచిత్ర నేపథ్య గాయకుడు శ్రీకృష్ణ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యంగిరా దేవి చాలా మహిమగల దేవతని, ప్రత్యేంగిరా హోమం ద్వారా అన్ని సమస్యలు తీరుతాయన్నారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, సువర్ణలత, విఠల్‌శర్మ, సాయికుమార్‌శర్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మాధవీలతను గెలిపించాలి



పాతబస్తీ అభివృద్ధిని విస్మరించిన మజ్లిస్ పార్టీని ప్రజలు ఓడించడం ఖాయమని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని చింతల్ బస్తీలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతకు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు.

–సైదాబాద్, ఏప్రిల్ 28

## దేశ సంపదను అదానీకి దోచిపెట్టిన బీజేపీ

ఆర్కేపురం, ఏప్రిల్ 28 : పదేండ్ల బీజేపీ పాలనలో దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుకా ఉపేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆర్కేపురం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత ఆధ్వర్యంలో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలాటి రమేశ్, యాదవరెడ్డి, లింగస్వామిగౌడ్, సైదులు, భూపాల్‌రెడ్డి ఉన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుకు కృషి

కందుకూరు. ఏప్రిల్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తున్నట్లు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం మండలంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి, శ్రీధర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, రాంరెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి

## చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం



మాదాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 28 : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల గడ్డపై విజయం సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం మాదాపూరు, కొలను గూడ, గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, తాళ్ల కార్తీక్, బర్కం వెంకటేశ్, గుయ్యని సామయ్య, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు తొలగించే కుట్రలు

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 28:పాతనగరం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వలీఉల్లాహ్ సమీర్ అన్నారు. ఆదివారం చాదర్‌ఘాట్‌లోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. అంతకుముందు వివిధ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వలీ ఉల్లాహ్ సమీర్ మాట్లాడుతూ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్‌లను పూర్తిగా తొలగించే కుట్రలు చేస్తుందని అన్నారు. ఇన్‌చార్జిలు షేక్ అక్బర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అర్షద్, ముజఫర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వలీఉల్లాహ్ సమీర్

## బీజేపీ జెండా ఎగరేస్తాం

ఆర్కేపురం, ఏప్రిల్ 28 : గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ దగా చేసిందని, హామీలు అమలు చేసేవరకు ఆ పార్టీకి ఓటు వేయొద్దని సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ, జేబీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల గడ్డంపై బీజేపీ జెండాను ఎగరవేస్తామని అన్నారు.

